

"మీరు ఒక ప్రత్యేక వ్యక్తి, అనుచరులుగా ఉండకండి, నాయకుడిగా ఉండండి.. ఇతరులను నాయకుడిగా చేయండి." అనే సిద్ధాంతాన్ని నమ్మి.. తన లాంటి నాయకులను తయారు చేయాలన్న సంకల్పంతో.. తెలంగాణ అస్థిత్వాన్ని చాటిచెప్పేందుకు మనకంటూ ప్రాంతీయ పార్టీ ఉండాలన్న లక్ష్యంతో తెలంగాణ రక్షణ సమితి పార్టీకి అంకురార్పణ చేశారు. నీళ్లు.. నిధులు.. నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్)ని ఏర్పాటు చేసిన మాజీ సీఎం కేసీఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ చేయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతుకగా ఉండాలన్న ఆలోచనతో టిఆర్ఎస్(డి) పార్టీని స్థాపించారు. అంతేకాదు జనవరి 17, 2025 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5850 కిలోమీటర్ల ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు నడుం బిగించాడు. ఇంతకీ ఆయన ఎవరో కాదు.. తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ.

- రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేందుకు టిఆర్ఎస్(డి) పార్టీ ఏర్పాటు
- జనవరి 17 నుంచి ప్రజా సంకల్ప పాదయాత్ర
- భద్రాచలం రాములోరి పూజతో మొదలై చిలుకూరు బాలాజీ ఆలయంలో పూజతో ముగింపు..
- ఎల్బీ నగర్ స్టేడియంలో భారీ ముగింపు సభ
- రాష్ట్ర వ్యాప్తంగా 5850 కిలోమీటర్లు సాగనున్న యాత్ర
- తెలంగాణ ప్రజల సమస్యలు వెలుగులోకి తెచ్చేందుకే యాత్ర
- పల్లెలు.. తండాలు.. గూడెలు.. పట్టణాలన్నీ పర్యటిస్తా..
- తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ

శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)



# తెలంగాణ అస్థిత్వానికి రక్షణగా ఒకే ఒక్కడు..

జనవరి 17 నుంచి ప్రజా సంకల్ప పాదయాత్ర

భద్రాచలం రాములోరి పూజతో మొదలు..

## తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ

### భద్రాచలం రాములోరి పూజతో మొదలై చిలుకూరు బాలాజీ ఆలయంలో పూజతో ముగింపు..

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న లక్ష్యంతో జనవరి 17, 2025 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5850 కిలోమీటర్ల ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టనున్నట్టు తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ తెలిపారు. భద్రాచలంలోని శ్రీ సీతారామస్వాముల వారి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభి.. జనవరి 17, 2026న హైదరాబాద్‌లోని చిలుకూరి బాలజీ ఆలయంలో పూజా కార్యక్రమాలతో ప్రజా సంకల్ప పాదయాత్రను ముగిస్తామని ఆయన తెలిపారు. ముగింపు రోజు ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, నాయకులు, వెంట నడిచే ఇతర పార్టీలతో కలిసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకే అడుగులు..**

70 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ప్రజలకు సరైన న్యాయం జరగలేదన్నారు. అనాదిగా నిరుద్యోగ సమస్య.. రైతుల కష్టాలు.. సామాన్యులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యాయని తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రైతులకు సకాలంలో విత్తనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు రాకపోవడం, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు రాకపోవడం వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని వెలికితీయలేదని, పసుపు బోర్డు ఏర్పాటు చేయలేదని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగానే ఉందన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజలను చైతన్యవంతులను చేసి వారికి కావాల్సిన హక్కులపై పోరాడేందుకు ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టనున్నట్టు తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ తెలిపారు.




### రాజకీయ రంగంలో కొత్త గొంతులు అవసరం...

తెలంగాణ రక్షణ సమితి 2023లో స్థాపించబడిన రాజకీయ పార్టీ అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన స్వంత శక్తి, అధికారంతో తన వ్యక్తిగత సామాజిక, రాజకీయ సేవను అందించడానికి తెలంగాణ రక్షణ సమితిని స్థాపించినట్టు వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ తెలిపారు. ఈ కొత్త పార్టీ స్థాపన తెలంగాణ రాజకీయ రంగంలో కొత్త గొంతులు, నాయకత్వం అవసరం పెరుగుతున్న తరుణంలో జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర, దాని ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయడం తెలంగాణ రక్షణ సమితి ప్రాథమిక లక్ష్యమని, సుపరిపాలన, సామాజిక న్యాయం, ఆర్థిక ప్రగతిని నిర్ధారించే దిశగా పని చేయడం ద్వారా రాష్ట్ర, దాని పౌరుల ప్రయోజనాలను ప్రోత్సహించాలని పార్టీ విశ్వసిస్తుందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగాల కల్పన, విద్య, ఆరోగ్య సంరక్షణ సంస్కరణలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళలు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు సాధికారత వంటి అనేక వాగ్దానాలు, కట్టుబాట్లు ఉన్నాయని, తెలంగాణ రక్షణ సమితి స్థాపనతో రాష్ట్రంలో స్థాపించబడిన రాజకీయ పార్టీలకు విశ్వసనీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించడమే టిఆర్ఎస్(డి) లక్ష్యమన్నారు. రాష్ట్ర రాజకీయ సంస్కృతిలో సానుకూల మార్పు తీసుకురావాలని, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నామని తెలంగాణ రక్షణ సమితి పార్టీ వ్యవస్థాపకుడు నరాల సత్యనారాయణ తెలిపారు.